# ఋషి పరంపర - ఈనాడు మన గోత్రములు

1. **భగీరథ (గంగోత్రి)** : భయంకర క్షామం ఏర్పడి నీటి కొరత ఏర్పడినప్పుడు కఠోర తపస్సు చేసి స్వర్గమునుండి గంగను భూమి మీద ప్రవహించేటట్టు చేశాడు.

ఇప్పుడు 'విశ్వాస-శ్రద్ధ'సంకటం అనే దుర్భిక్షము సంక్రమించి ఉంది. గురుదేవులు అవతరింపజేసిన దివ్యమైన జ్ఞానగంగ ద్వారా ప్రస్తుతం సమాజంలో ఉన్న భావనాత్మక లేమి హరించబడి సద్భావము అంతటా ప్రసరింపబడుతోంది.

2. **పరశురాముడు (యమునోత్రి)** : ఆనాడు 21 సార్లు, క్షత్రియులు (శక్తి)గల, సమాజనిర్మాణానికి అడ్డువచ్చి అవినీతికి పాల్పడేవారి వృత్తులను ఆయన తీవ్రంగా ఖండిచినారు. భ్రష్టులు, దుష్టుల మానసవృత్తులను మార్చడానికి తీవ్ర కృషి చేశారు.

ఇప్పుడు శాంతికుంజ్ నుండి వెలువడిన పుస్తకాలు ఆనాటి పరశు కార్యాన్ని నిర్వర్తిస్తు అనేక ఆలోచనల మాన్యతల భావనల గతివిధులలో ఊహించలేని మార్పును తెచ్చింది.

3. **చరకుడు (కేదార్‌నాథ్)** : అనేక మూలికలను పరిశోధించి రోగనివారణకు సంజీవిని మూలికలు వెతికి గుర్తించారు. ఓషధులతో మాట్లాడి వాటి గుణగణాలను నిర్ణయించి ఆ ప్రకారమే అనుసంధానము చేసి ఆనాడు పరీక్షించారు.

శాంతికుంజ్‌లో దుర్లభమైన యంత్రాల ద్వారా వనమూలికల పరీక్ష చేసి ఆయుర్వేద విజ్ఞానానికి ప్రాణం పోసింది.

4. **వ్యాసుడు (బదరీనాథ్)** : నరనారాయణ పర్వతాల మధ్య వసుధర జలప్రపాత సమీపంలో ఉన్న వ్యాసగుహలలో వినాయకుని సహాయంతో పురాణాలను రచించారు.

పరమ పూజ్య గురుదేవులు 4 వేదాలను, 18 పురాణాలను, 108 ఉపనిషత్తులను, 6 దర్శనాలను, 24 గీతలను, ఆరణ్యకాలు బ్రాహ్మణాల భాష్యము అందరికీ అర్థమయ్యే సులభశైలిలో రచించి అవి లుప్తము కాకుండా చేశారు.

5. **యాజ్ఞవల్క్యుడు (గుప్తకాశి)** : "త్రియజ్ఞనారాయణ" ప్రాంతములో యజ్ఞ విద్యను అభ్యసించి, యజ్ఞవిధానములో అనేక మార్పులను తీసుకువచ్చి మానవులమీదే కాక సమస్త జీవజంతువులమీద ప్రభావాలను పరిశీలించి ఆరోగ్యము చేకూర్చే విధివిధానాలను, వాతావరణమును శుద్ధిచేసే విధానములను కనుగొన్నారు.

బ్రహ్మవర్చస్ శోధ్‌సంస్థాన్ ప్రాంగణములో యజ్ఞోపచారపద్ధతులను అనుసంధానము చేసి వన మూలికలను యజ్ఞాగ్నిలో ప్రయోగించడము వలన శారీరిక, మానసిక, రోగాల నివారణ, వాతావరణ కాలుష్య నివారణ మొదలగు ఫలితాలను వైజ్ఞానికంగా చేసి నిరూపించుచున్నారు.

6. **ఆదిశంకరాచార్యులు (జ్యోతిర్మఠం)** : జ్యోతిర్మఠం వద్ద తపస్సు చేసి దేశము నలుమూలలా మఠాలను స్థాపించి, విభిన్న సంస్కృతులను సమన్వయించి ధార్మిక సంస్థలద్వారా జనజాగృతి కలుగజేయదలిచారు.

శాంతికుంజ్ తత్వావధానంలో 2400 గాయత్రీ శక్తి పీఠాలు ధర్మాచరణ సమున్నతముచేసి, చలప్రజ్ఞా సంస్థలు, స్వాధ్యాయమండలులు యుగచేతన ప్రకాశాన్ని నలుమూలలా ప్రసరింపజేస్తున్నాయి.

7. **జమదగ్ని (ఉత్తరకాశీ)** : పిల్లలకు, వానప్రస్థులకు సరిపోయే సమగ్రమైన శిక్షణ వ్యవస్థను, అల్పకాలీన, ప్రాయశ్చిత్త సాధనా విధానాలను, ఇతర సంస్కారాలను చేసే వీలు తన గురుకులంలో చేశారు.

శాంతికుంజ్‌లో లోకసేవకుల శిక్షణ, బాల బాలికలకు నైతికశిక్షణ, యుగశిల్పి విద్యాలయంలో సమాజ నిర్మాణ శిక్షణ జమదగ్ని పరంపరను ముందుకు సాగించే ప్రయత్నమే.

8. **పతంజలి (రుద్రప్రయాగ)** : యోగవిజ్ఞానము మీద అనేక ప్రయోగాలు చేసి వాటిని ప్రచారము చేశారు, మానవ శరీరంలో నిక్షిప్తమైన అనేకశక్తి కేంద్రాల జాగరణ వల్ల అనంతశక్తిని, సిద్ధులను సంపాదించవచ్చునని నిరూపించారు.

శాంతికుంజ్‌లో యోగత్రయి అయిన కాయకల్ప, ఆసన, ప్రాణాయామాల వల్ల అనేక సాధకులలో శారీరిక, మానసిక మార్పులను యోగ్యులైన చికిత్సకుల ద్వారా పరీక్షింపబడి సాధన సత్ఫలితాలను శాస్త్రీయపద్ధతులద్వారా నిరూపించబడుతున్నది.

9. **వశిష్టుడు (దేవప్రయాగ)** ః దేవప్రయాగలో యోగవాశిష్టమును రామునకు ఉపదేశించిన వశిష్టులు ధర్మాన్ని – రాజనీతిని సమన్వయించారు.

శాంతికుంజ్ సూత్రధారులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, ఆ తరువాత తమ సాహిత్యాన్ని సృజించి సమాజానికీ, దేశానికీ, రాజనీతినీ ధర్మాన్ని సమన్వయించి నూతన మార్గము చూపారు.

10. **పిప్పలాద (ఋషికేశ్)** ః మనస్సు మీద ఆహారము యొక్క ప్రభావాన్ని పరిశీలించారు. ఆయన రావిపళ్లు తీసుకుని ఆత్మ సంయమనము ద్వారా ఋషిత్వమును పొందారు.

శాంతికుంజ్‌లో కల్పసాధనకు వచ్చే సాధకులలో ఉడికించిన అన్నము, ఆకుకూరల ప్రభావాన్ని పరిశీలిస్తున్నారు.

11. **సూత–శౌనక ( ఋషికేశ్)** ః ఋషికేశ్‌లోనే సూత, శౌనకులనే పురాణకవుల ద్వారా జ్ఞానయజ్ఞము జరిగేది.

శాంతికుంజ్ నుండి వెలువడిన ప్రజ్ఞాపురాణ కథనము ఎంత ప్రఖ్యాతమైనదంటే ప్రజలు దీనిని యుగపురాణముగా భావిస్తున్నారు.

12. **కణాద ఋషి** ః అథర్వణవేద శోధపరంపరలో తన కాలములో ఉన్న అణువిజ్ఞానానికి వైజ్ఞానిక, ఆధ్యాత్మిక వాదానికి మధ్య సమన్వయం చేకూర్చినారు.

బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ ఆధ్యాత్మిక–విజ్ఞాన సమన్వయము ప్రమాణాల ద్వారా చేస్తునది.

13. **విశ్వామిత్రుడు (హరిద్వార్)** ః గాయత్రీ మంత్రద్రష్టగా సస్పృజేతగా గుర్తింపబడ్డారు, ఆయన సప్తఋషులతో కూడి తపస్సు చేసి ఆదిశక్తి గాయత్రిని సాక్షాత్కరింప చేసుకున్నారు.

ఆ ప్రదేశమే శాంతికుంజ్, గాయత్రీ తీర్థ్ నిర్మింపబడిన స్థలము. విశ్వామిత్రుని సృజన, సాధన, సూక్ష్మసంస్కారాలు ఇక్కడ చాలా ఎక్కువగా ఇప్పటికీ ఉన్నాయి. ఆ ఆదిశక్తి యుగశక్తి స్వరూపాన్ని 24 శక్తి ప్రతిమలను ప్రతిష్ఠించి సంపూర్ణ విశ్వానికి “వసుధైకకుటుంబకం” అనే సద్బుద్ధినిచ్చే ప్రేరణ శాంతికుంజ్ నుంచి ఇవ్వబడుచున్నది. అనేకమంది సాధకులు ఇచ్చట నివసిస్తూ గాయత్రీ అనుష్ఠానాల ఆధ్యాత్మిక క్షేత్రంలో సిద్ధి పొందుచున్నారు. శబ్దశక్తి యొక్క వైజ్ఞానిక అనుసంధానము ఇక్కడ జరుగుచున్నది.

14. **నారద (గుప్తకాశీ)** ః దేవర్షి నారదుడు గుప్తకాశీలో ఉండి తపస్సు చేశాడు. తన వీణానాదముతో నిరంతరము జనజాగరణ కార్యక్రమాలలో నిమగ్నులై శక్తిని పెంపొందించేవారు.

శాంతికుంజ్ యుగగాయకశిక్షణ వేలమంది పరివ్రాజకులకు శిక్షణ ఇచ్చి జీవులలో సంగీతము ద్వారా జనజాగరణ ప్రయత్నాలు చేస్తున్నారు.

15. **బుద్ధుడు** ః బుద్ధుని పరివ్రాజకులు దీక్షలు తీసుకుని ప్రపంచపర్యటనకు బయలుదేరేవారు.

శాంతికుంజ్ నుండి అన్ని దేశాలకు మన దివ్య సంస్కృతి సందేశాన్ని వినిపించుటకు అనేకులు, ప్రజ్ఞాపుత్రులు బయలుదేరి ఈ కార్యక్రమము చేపట్టినారు.


16. **ఆర్యభట్టు** ః సౌరమండలములోని గ్రహాలకు, భూమికి మధ్య శక్తి ధారలు ఏవిధంగా ప్రవహిస్తున్నాయో లెక్క కట్టి వాటి ఆధారంగా భూమి వాతావరణము, ప్రాణిసముదాయము ఏ విధంగా ప్రభావితమగుచున్నదో తెలిపినారు.

శాంతికుంజ్‌లో నెలకొల్పిన వేదశాలలో ఫలితాలను ఆధునికయంత్రాలతో సమన్వయపరచి జ్యోతిర్విజ్ఞాన అనుసంధాన కార్యము జరుగుచున్నది. దృశ్యగణిత పంచాంగము ఇచ్చట నుండి వెలువడిన ముఖ్య జ్యోతిషప్రచురణము.

ఇంతే కాక పరమపూజ్య గురుదేవులు దక్ష ప్రజాపతి, ఇతర సప్తఋషులు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు, చైతన్య మహాప్రభు, సంత్ జ్ఞానేశ్వర్, తులసీదాస్, సమర్థగురురామ్‌దాస్, ప్రాణనాథ మణిప్రభు, రామకృష్ణ పరమహంస మహానుభావుల ధర్మాచరణ ప్రక్రియలను శాంతికుంజ్‌లో అనుసరింపజేస్తున్నారు.

(పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ ః
16 వ అధ్యాయము– ఋషుల పురాతన ప్రణాళికల శుభారంభం–క్రియాన్వయనము)

హిమాలయాలలో అనేక మంది ఋషులు అందజేసిన తమ వైజ్ఞానిక సాధనలను మనము గోత్రములుగా తీసుకున్నాము. కానీ ఈనాడు వాటిని మర్చిపోయాము. అందువల్ల పరమ పూజ్య గురుదేవులు తమ “హమారీ వసీయత్ అవుర్ విరాసత్ ”(ఆత్మ కథ)లో హిమాలయాలలో ఉన్న 16 ఋషులు, మానవజాతి నేటి వంశానుసారముగా చేయవలసిన జీవిత విధానములను అందజేశారు. పైన ఇవ్వబడిన 16 ఋషులలో ఒకరిని మీ గోత్రంగా నిర్ణయించుకుని నిత్య జీవితంలో ఆచరించండి.




Name:................................................................ Place:................................................................

Samaya daan :........................................................ DOB(DD/MM/YY):..........................................

Amsha daan :........................................................ Contact Number:..........................................

Prathibha daan:..................................................................................................................................

## మనిషి పరిస్థితుల దాసుడు కాదు, అతడు వాటి నిర్మాత, నియంత్రణకర్త మరియు స్వామి




Name:........................................ Place:........................................

Samaya daan :........................................ DOB(DD/MM/YY):........................................

Amsha daan :........................................ Contact Number:........................................

Prathibha daan:........................................................................................

# 14 ఋషి పరంపర

1.భగీరథుడు (గంగోత్రి) – భయంకర క్షామాన్ని నివారించడానికి తన కఠోర తపస్సుతో ఆకాశ గంగను భూమికి దింపాడు.

2.పరశురాముడు (యమునోత్రి) – అవినీతి పరులు, భ్రష్టులు, దుష్టులు అయిన వారి వృత్తులను ఖండించారు. ఆపై వృక్షారోపణ (సూక్ష్మ రచనాత్మక బీజాలను నాటడానికి ప్రతీక) చేసారు.

3.చరకుడు (కేదారనాథ్) – మూలికా పరిశోధనకై ఓషధులతో మాట్లాడి గుణగణాలను నిర్ణయించేవారు, సంజీవినిని గుర్తించారు.

4.వ్యాసుడు (బదరీనాథ్ )– వ్యాస గుహలలో వినాయకుని సహాయముతో పురాణాలను రచించారు.

5.పతంజలి మహర్షి (రుద్రప్రయాగ)– అలకనందా, మందాకిని సంగమస్థానాలలో రుద్ర ప్రయాగ వద్ద యోగ విజ్ఞానము మీద అనేక ప్రయోగాలు చేసి వాటిని ప్రచారము చేసారు.

6.యాజ్ఞవల్క్యుడు (గుప్తకాశీ) – త్రియజ్ఞనారాయణ ప్రాంతములో యజ్ఞ విద్యను అభ్యసించాడు.

7.విశ్వామిత్రుడు (హరిద్వార్)– గాయత్రీ మహా మంత్ర ద్రష్టగా సృజేతగా గుర్తింపబడుచున్నాడు.

8.జమదగ్ని (ఉత్తరకాశీ) – ఈయన గురుకులం ఉత్తరకాశీలో ఉండేది. అల్పకాలీన సాధన, ప్రాయశ్చిత్త విధానాలు, ఇతర సంస్కారాలు చేసుకోనె విలుండేది.

9.దేవర్షి నారదుడు (గుప్తకాశీ) – తన వీణానాదముతో నిరంతరము జనజాగరణ కార్యక్రమాలలో నిమగ్నులై ఉండేవారు.

10.వశిష్ఠుడు (దేవప్రయాగ) – దేవప్రయాగలో రామునకు యోగవాశిష్ఠము ఉపదేశించిన వశిష్ఠులు ధర్మాన్ని – రాజనీతిని సమన్వయించారు.

11.ఆదిశంకరులు (జ్యోతిర్మఠం)– తపస్సు చేసి, దేశము నలుమూలలా మఠాలను స్థాపించారు. విభిన్న సంస్కృతులను సమన్వయించి ధార్మిక సంస్థల ద్వారా జన జాగృతి కలుగ చేయుట ఆయన లక్ష్యము.

12.పిప్పలాద ఋషి (ఋషికేశ్) – మనస్సు మీద ఆహారము యొక్క ప్రభావాన్ని పరిశీలించారు.

13.కణాద ఋషి– అధ్వర్వణ వేద శోధ పరంపరలో తన కాలములో ఉన్న అణువిజ్ఞానానికి వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, వాదానికి మధ్య సమన్వయం చేకుర్చినారు.

14. సూత–శౌనక ఋషులు – (ఋషికేశ్) – వీరిరువురు పురాణముల జ్ఞానయజ్ఞము చేసినారు.

15.బుద్ధుడు – ఆయన పరివ్రాజకులు దీక్షలు తీసుకొని ప్రపంచపర్యటనకు బయలు దేరినారు.

16.ఆర్యభట్టు – సౌరమండలములోని గ్రహాలకు, భూమికి మధ్య శక్తి ధారలు ఏవిధంగా ప్రవహిస్తున్నాయో లెఖ్క గట్టి వాటి ఆధారముగా భూమి వాతావరణము, ప్రాణి సముదాయము ఏ విధంగా ప్రభావితమగుచున్నదీతెలిపినారు.

హిమాలయాలలో అనేక మంది ఋషులు అందజేసిన తమ వైజ్ఞానిక సాధనలను మనము గోత్రములుగా తీసుకున్నాము. కానీ ఈనాడు వాటిని మర్చిపోయాము. అందువల్ల పరమ

పూజ్య గురుదేవులు తమ ''హమారీ వసీయత్ అవుర్ విరాసత్ ''(ఆత్మ కథ)లో హిమాలయాలలో ఉన్న 14 ఋషులు, మానవజాతి నేటి వంశానుసారముగా చేయవలసిన జీవిత విధానములను అందజేశారు. పైన ఇవ్వబడిన 14 ఋషి పేర్లలో ఒకరిని మీ గోత్రంగా నిర్ణయించుకుని నిత్య జీవితంలో ఆచరించండి.

## మనిషి పరిస్థితుల దాసుడు కాదు, అతడు వాటి నిర్మాత, నియంత్రణకర్త మరియు స్వామి